ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 06.07.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లో అర్హత కలిగిన వ్యక్తులు ఓటు హక్కు కోల్పోకుండా బీఎల్ఏలు , బీఎల్ఓలతో సమన్వయం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను , ఆకాంక్షలను అమలు చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.
3. హనుమకొండ జిల్లా కాజీపేటలోని నూతన రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో త్వరలోనే ఉత్పత్తి ప్రారంభం కానుందని రైల్వే బోర్డు ఛైర్మన్ సతీశ్‌కుమార్ ప్రకటించారు.
4. రాష్ట్రంలో రాబోయే ఏడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**పొన్నం ప్రభాకర్**

రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ- ఎస్ ఐఆర్ లో అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటు కూడా కోల్పోకుండా బీఎల్ఏలు, బీఎల్ఓ లతో సమన్వయం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులను మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా

ముఖ్యమైనదన్నారు. ప్రతీ ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు చేరాయని సవరణ ప్రక్రియ విజయవంతంగా జరగాలన్నారు.

పీటీసీ, సిద్దిపేట

**బండి సంజయ్**

దేశభక్తి అనేది నినాదాల్లో కాదు , త్యాగంలోనే కనిపిస్తుందని అనడానికి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితమే నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ముఖర్జీ ఆశయాలను, ఆకాంక్షలను అమలు చేస్తోందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖర్జీ కలను నెరవేరుస్తూ కాశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను రద్దు చేయడం , దేశ స్వయం సమృద్ధి కోసం మేక్ ఇన్ ఇండియా , స్టార్టప్ ఇండియా వంటి పథకాలను తీసుకురావడం ఇందుకు నిదర్శనమన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాల మేరకు దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తూ దేశాన్ని ముందుకు నడిపించడమే ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన నివాళి అని బండి సంజయ్ పేర్కొన్నారు.

**జగ్జీవన్ రాం సీఎం**

స్వాతంత్ర్య సమరయోధుడు , భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

డెస్క్

**అడ్లూరి**

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సామాజిక సమానత్వం, అభివృద్ధి కోసం కృషి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ధర్మపురి క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి , సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

పిటిసి,జగిత్యాల

**పొంగులేటి**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండున్నరేళ్లలోనే సంక్షేమం , అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని ఎన్నో ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలంలో సుమారు 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టే అనేక మౌలిక వసతుల పనులకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్పర్సన్ రెహానా బేగం తదితరులతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. కల్లూరు కొత్త మున్సిపాలిటీగా మారిన నేపథ్యంలో , భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయించి దీనిని సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు.

డెస్క్

సిరిసిల్ల-జూనోసిస్

జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వ్యాధుల ప్రమాదం , నివారణోపాయాలపై అవగాహన కల్పించే ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాజన్న సిరిసిల్ల

జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ రాహుల్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ డాక్టర్ రాహుల్)

(పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

కాజీపేట - రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

హనుమకొండ జిల్లా కాజీపేట అయోధ్యపురంలోని నూతన రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో త్వరలోనే ఉత్పత్తి ప్రారంభం కానుందని రైల్వే బోర్డు ఛైర్మన్ సతీశ్‌కుమార్ ప్రకటించారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవతో కలిసి ఆయన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రైల్వే బోర్డు ఛైర్మన్ కాజీపేటలో నూతన తరం కోచ్‌లు తయారవుతాయని , స్థానికులకు ఉద్యోగాల కల్పనపై చర్చిస్తామని తెలిపారు. అలాగే కాజీపేట అమృత్‌భారత్ పనులు, సిగ్నల్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో కవచ్ 4.0 సాంకేతికత అమలు తీరును కూడా రైల్వే బోర్డు ఛైర్మన్ సమీక్షించారు.

(పీటీసీ, వరంగల్)

ములుగు-సీతక్క

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ములుగు జిల్లాలో పర్యటిస్తారని మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకుని 6 వేల కోట్లకు పైగా పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని మంత్రి వెల్లడించారు.

బైట్ ... మంత్రి సీతక్క

(PTC Mulugu Dist )

ఆసిఫాబాద్-విద్యుత్ కనెక్షన్లు

ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు మరింత వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడంలో భాగంగా అపార్ట్ మెంట్లు, వాణిజ్య సముదాయాలకు ఒకే దరఖాస్తు ద్వారా బహుళ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఉత్తమ్ తెలిపారు. ఈ విధానం ద్వారా ఒకే భవనంలో అవసరమైన అన్ని విద్యుత్ కనెక్షన్ల కోసం విడివిడిగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా అన్ని కనెక్షన్లను నమోదు చేసుకోవచ్చని చెప్పారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

నల్లగొండ-పత్తి

జాతీయ పత్తి ఉత్పాదకత పథకం-ఎంసీపీలో నల్లగొండ జిల్లాకు చోటు దక్కిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. ఈ పథకం కింద రైతులకు ఉచితంగా నోటిఫైడ్ బీటీ హైబ్రీడ్ పత్తి విత్తనాలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 వరకు పత్తి విత్తనాలతో పాటు వేప నూనె , సూక్ష్మపోషకాల మందులను రాయితీపై రైతులకు అందజేస్తారని చెప్పారు.

(పీటీసీ, నల్లగొండ)

**కరీంనగర్ విద్యుత్ శాఖ సూపరింటెండెంట్**

కరీంనగర్ జిల్లాలో విద్యుత్ వినియోగ దారులకు , వ్యవసాయ రైతులకు వర్షాకాలంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్ ఫోన్ చేస్తే తమ సిబ్బంది

అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని కరీంనగర్ జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ అఫ్ ఇంజనీర్ ఆర్.రవీందర్ ఆకాశవాణితో తెలిపారు.

బైట్ ... ఆర్. రవీందర్

పిటిసి, కరీంనగర్

సిరిసిల్ల జిల్లా- సీజన్ వ్యాధులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల కట్టడికి వైద్యా రోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంహెచ్ వో ఏంజెలా అల్ ఫ్రెడ్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 27 ప్రాంతాలను హైరిస్క్ గా గుర్తించినట్టు తెలిపారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**సంగారెడ్డి-ప్రభుత్వ ఆసుపత్రి**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌లో నవజాత శిశువు మృతి చెందిన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి విచారణ కమిటీ విచారణ ప్రారంభించింది. కమిటీ సభ్యురాలు డాక్టర్ కవిత జహీరాబాద్ ఆసుపత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. బాధిత మహిళ ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఆమెకు అందించిన వైద్య సేవలు , నవజాత శిశువుకు అందించిన చికిత్స, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు , విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది బాధ్యతలు తదితర అన్ని అంశాలపై కమిటీ సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించనుంది

PTC¸SANGAREDDY

**వాతావరణం**

రాష్ట్రంలో రాబోయే ఏడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేడు రాష్ట్రంలోని అనేక చోట్ల వర్షాలు కురవవచ్చని, ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు , మెరుపులు, గంటకు 50-60 కి.మీ. వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

డెస్క్

**వాసాలమర్రి-అభివృద్ధి పనుల పరిశీలన**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ ఉదయం పరిశీలించారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

**ఎల్ఆర్ఎస్-సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కింద కల్పించిన రాయితీని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు. ఈనెల 31వ తేదీ వరకు రాయితీ పొందేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు.

పీటీసీ, సిరిసిల్ల

**హన్మకొండ-సర్**

హన్మకొండ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఎవరికీ అనుమానాలు వద్దని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. పోలింగ్ బూత్ ల వారీగా బీఎల్ఓలు ఇప్పటికే పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి స్వీకరించడం మొదలైందని పేర్కొన్నారు.

పీటీసీ, వరంగల్

**ఖమ్మం-ఫైలేరియా**

ఖమ్మం జిల్లాలో ఫైలేరియావ్యాధి నిర్మూలనలో భాగంగా ఈ రోజు నుంచి ట్రాన్స్ మిషన్ అసెస్మెంట్ సర్వే ను నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు చెప్పారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి 20 ఏళ్లు నిండిన వ్యక్తులకు ఈ పరీక్షలను నిర్వహిస్తారని డాక్టర్ రామారావు చెప్పారు.

పీటీసీ, ఖమ్మం

**సర్- నాగర్ కర్నూల్ కలెక్టర్**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా ఎరువుల పంపిణీని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ నేరుగా పరిశీలించారు.

పీటీసీ, నాగర్ కర్నూల్

**సిరిసిల్ల జిల్లా-నైపుణ్య శిక్షణ**

నిరుద్యోగ ఎస్టీ యువతీ , యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇస్తు న్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి సబ్సిడీతో కూడిని శిక్షణ ఇస్తున్నామని  పేర్కొన్నారు.

పీటీసీ, సిరిసిల్ల

**బీఆర్ఎస్ ధర్నా**

నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న , వరిధాన్యం కొనుగోళ్లలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ  BRS పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన నిర్వహించారు. స్థానిక మార్కెట్ చైర్మన్ అవినీతిపై బహిరంగ చర్చకు బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

పీటీసీ, నాగర్ కర్నూల్

సిరిసిల్ల జిల్లా-వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. స్వామి వారి దర్శనానికి ఉదయం నుంచి క్యూ లైన్ల లో భక్తులు బారులు తీరారు. దాంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

(పీటీసీ, సిరిసిల్ల)